తుల్జా భవాని మాత పూజలోఎమ్మెల్యే
నవతెలంగాణ-గండీడ్



మండల పరిధిలోని మన్సూర్ పల్లి తండా తుల్జా భవాని ఆలయంలో సోమవారం ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బద్రునాయక్, జడ్పీటీసీ మాచారం శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ లక్ష్మీబాయి, మండల నాయకులు రాజ్ కుమార్ రెడ్డి, గోపాల్ రెడ్డి,వెంకట్రాంరెడ్డి, రామ్ రెడ్డి, రామచంద్ర రెడ్డి,ఉప్పరి గోపాల్,బిక్షపతి,రాజు నాయక్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

1
నవతెలంగాణ
మహబూబ్‌నగర్
బుధవారం | అక్టోబర్ 25, 2023 | www.navatelangana.com

అంత్యక్రియలకు ఆర్థిక సాయం
నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని చోక్కంపెట్ గ్రామంలో మంచాల రాములు(50) అకస్మాత్తుగా మరణించారు.మృతికి యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంచాల కృష్ణయ్య, ఉప సర్పంచ్ బోయ నీలమ్మ, వార్డ్ మెంబెర్స్ మంచాల జ్యోతి, బత్తుల యాదయ్య గౌడ్, మంచాల నర్సింహులు, గ్రామ కో ఆప్షన్ అజీమోద్దీన్, సీనియర్ నాయకులు మంచాల మల్లేష్, పార్టీ గ్రామ అధ్యక్షులు యాదగిరి, ఉపాధ్యక్షులు అజీమ్, యూత్ వింగ్ అధ్యక్షుడు బోయ రాజు, యూత్ వింగ్ ఉప అధ్యక్షులు ప్రేమ్ కూమార్, మంచాల రాజు, నర్సింహులు, సురేష్, శేఖర్, మల్లేష్, రమేష్, కూమార్, నర్సింహ, నత్తి శంకర్, గోపాల్, చెంద్రయ్య, లక్ష్మి నారాయణ, ప్రవీణ్, నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పాలమూరులో ద్విముఖ పోటీ

టీఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య పోటీ
- బీజేపీ పోటీ నామ మాత్రమే
- రెండు నియోజకవర్గాల్లో మాత్రమే ప్రభావం చూపే అవకాశం
- ఎన్నికల్లో బీసీ ఓటర్లు కీలకం



నవంబర్లో జరగబోయే ఎన్నికల్లో మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు పార్టీల మధ్యనే తీవ్రంగా పోటీ నెలకొనే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా అధికార పార్టీ బీఆర్ఎస్ కాంగ్రెస్ మధ్యనే పోటీ ఉంటుంది. బీజేపీ ప్రచార ఆర్భాటం చేస్తున్నప్పటికీ ఉమ్మడి జిల్లాలో ఏ ఒక్క స్థానంలోను గెలిచే అవకాశాలు లేవు. కల్వకుర్తి మహబూబ్నగర్ నియోజకవర్గం కొంత ప్రభావం చూపి అవకాశాలు కనిపిస్తున్నాయి. సగం నియోజకవర్గాలలో కాంగ్రెస్ మిగతా సగం నియోజకవర్గం టిఆర్ఎస్ మొదటి స్థానంలో ఉంది. బీఎస్పీ వామపక్ష పార్టీలు ప్రభావితం చూపే అవకాశాలు ఉన్నాయి.

నవ తెలంగాణ- మహబూగర్ ప్రాంతీయ ప్రతినిది

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 నియోజకవర్గాలున్నాయి. 2018 లో జరిగిన ఎన్నికల్లో 13 స్థానాలలో బీఆర్ఎస్ విజయం సాధించగా కొల్లాపూర్‌లో మాత్రం కాంగ్రెస్ గెలిచింది. మూడు నెలలు తిరగకుండానే కాంగ్రెస్ నుంచి బీరం హర్షవర్ధన్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి వెళ్లిపోయారు.నవంబర్ 31న జరిగే శాసనసభ ఎన్నికలకు రాజకీయ పార్టీలు సమాయతమౌతున్నాయి. ముఖ్యంగా రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ మూడోసారి గెలువాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా చేస్తున్నారు.తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌ను ఆశీర్వదించి సోనియా గాంధీకి బహుమతిగా ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు కొడుతున్నారు. ప్రధానంగా బీఆర్ఎస్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతు సంక్షేమ పథకాలతో పాటు అనేక ప్రజా శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని పథకాలను అమలు చేస్తున్నామని ప్రజలకు చెబుతున్నారు. మహ బూబ్‌నగర్ నియోజకవర్గంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ రెండు పర్యాయాలు గెలిచాడు. పట్టణ సుందరీకరణ కోసం ఆయన అనేక చర్యలు తీసుకున్నారు. ట్యాంక్ బండ్ యూకో పార్క్ మెడికల్ కళాశాల వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. పర్యాటక శాఖ మంత్రిగా శ్రీనివాస్ గౌడ్ పట్టణంలో తగు రీతిలో శిల్పాలు విగ్రహాలను ఏర్పాటు చేసి పట్టణ ప్రజలను ఆకట్టుకుంటున్నారు.మంత్రి నిరంజన్ రెడ్డి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి గద్వాల కృష్ణమోహన్ రెడ్డి ,అబ్రహం ,కల్వకుర్తి జైపాల్ యాదవ్ ,అచ్చంపేట గువ్వల బాలరాజ్ ,మక్తల్ చిట్టెం రామ్మోహన్ రెడ్డి ,నారాయణపేట రాజేందర్ రెడ్డి, షాద్‌నగర్ అంజయ్య యాదవ్ లు, బీఆర్ఎస్ నుంచి పోటి పడుతున్నారు. వీరంతా పార్టీ చేస్తున్న సంసంక్షేమ పథకాలను ప్రచారం చేస్తూ ఓటర్లను ప్రభావితం చేస్తున్నారు. రైతుబంధు ఉచిత విద్యుత్తు సాగునీటి ప్రాజెక్టులు వంటి వాటిని ముందు పెట్టి తమకు ఓటు వేయాలని ప్రజలను కోరుతున్నారు. అయితే పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు స్థానిక ఎమ్మెల్యేల వ్యవహార శైలిని ఏమాత్రం ప్రభావితం చేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ మాత్రం అధికార పార్టీ ప్రజా వ్యతిరేక విధానాల నే ప్రచారం చేస్తున్నాయి. పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు అమలు ఏమో గాని నిరుద్యోగుల పట్ల వివక్ష కనబరుస్తున్నారని తీవ్ర విమర్శలున్నాయి. నిరుద్యోగ బృతి దళితులకు మూడెకరాల సాగు భూమి దళిత బంధు బీసీ బందు వంటివి ఏవి స్థాయిలో అమలు కావడం లేదు. దీంతో ఏ నియోజకవర్గంలోనైనా ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళితే అనుకూల వాతావరణం ఉండే అవకాశాలు ఉన్నాయి.



బీఎస్పీ వామపక్షాలు కీలక

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో బీఎస్పీ వామపక్ష పార్టీలు గెలవక పోయినప్పటికీ గెలుపోటములలో వీరు ప్రధాన భూమిక పోషిస్తారు. ముఖ్యంగా వీరు ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనార్టీలకు ఎక్కడ అన్యాయం జరిగినా ప్రజల పక్షాన నిలబడి ఉద్యమాలను కొనసాగిస్తుంటారు. కార్మికులు కర్షకులు రైతులు విద్యార్థులు మహిళలు ప్రధానంగా యువత వారు ఎదుర్కొంటున్న సమస్యల కోసం నిత్యం ప్రజాపోటలు చేస్తారు. వీరికి ఉన్న ఓటు బ్యాంక్ ఉపయోగిస్తే ప్రధాన పార్టీలు సైతం ఓటమిపాలయ్య అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

జూరాల కాలువలో విద్యార్థి గల్లంతు
నవతెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలో మంగళవారం జూరాల కాలువలో విద్యార్థి గల్లంతైన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. ఆత్మకూరు పట్టణ సమీపంలో గుంటిపల్లి రోడ్డు దగ్గర గల జూరాల ఎడమ కాలువ నందు అమరచింత పట్టణానికి చెందిన జాఫర్(20) సంవత్సరాల విద్యార్థి గల్లంతైనట్లు తెలిపారు . విద్యార్థి యొక్క తల్లిదండ్రులు అమర చింత పట్టణానికి చెందిన వారు వ్యాపార నిమిత్తం కొంత కాల క్రితం ఆత్మకూరు పట్టణంలో నివాసం ఉంటున్నారు .సోమవారం ఉదయం బట్టలు ఉతికేందుకు తల్లిదండ్రులతో కలిసి వెళ్లినాడు అయితే బట్టలు ఉతికిన తర్వాత కొద్ది బట్టలు ఇంటి దగ్గర వేస్తామని బైక్ పై వేసి తిరిగి వచ్చేసరికి కాల్వ ప్రాంతాల్లో జాఫర్ కనపడక పోయే సరికి అక్కడే చెప్పులు బట్టలు ఉండడంతో జాఫర్ గల్లంతయినట్లు గుర్తించి తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం అందించారు.స్థానిక ఎస్ఐ నరేందర్,ఏ ఎస్సై బీచుపల్లి గాలింపు చర్యలు చేపట్టారు. నీటి ఉధృతి ఎక్కువగా ఉన్నందువల్ల సాయంత్రం వరకు మృతదేహం లభ్యం కాలేదు.

రక్షణ చర్యలు చేపట్టాలి: సీపీఐ

జూరాల ఎడమ కాలు దగ్గర అనేకమంది చనిపోతున్న గతంలో కూడా అనేకమంది చనిపోయారు కావున ప్రభుత్వం రక్షణ చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు సిపిఐ మండల పార్టీ కార్యదర్శి రాబర్ట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువ మెట్ల వెంబడి జాలి ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

.. మాల్ దొడ్డిలో వైకుంఠధామం లేక ఇక్కట్లు



నవ తెలంగాణ- ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండల పరిధిలోని మాల్దొడ్డి గ్రామంలో మాదిగలకు వైకుంఠ దామం లేక శివాని పూడ్చడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు గ్రామంలోని వైకుంఠ దామం ఉన్న లేనట్టుగా మాదిగలకు వైకుంఠధామం లేదని పెత్తందారుల భయంతో వైకుంఠ ధామంలో శవాన్ని పూడ్చడానికి భయపడుతున్నారు అదేవిధంగా ఎక్కడ గతించడం లేక గత 70 ఏళ్లుగా పాత స్థలాల్లో మట్టి దానం దాన సంస్కారం యధావిధిగా అక్కడే పూసుకోవడం జరిగింది పూడ్చడానికి దారులు సక్రమంగా లేకపోవడంతో వరి పైరులపై నడవాల్సి వచ్చింది ఇదేమిటని అడగగా మా ఊర్లో వైకుంఠ ధామం లేదు కాబట్టి పాత పద్ధతిలోనే పాత స్థలాలలో పోల్చుకుంటున్నామని గ్రామానికి చెందిన మాదిగలు ఆవేదన వ్యక్తం చేశారు కావున ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని వైకుంఠధామం ఉందా లేదా అనేది నిర్ధారణ చేసి మాదిగలకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు స్థానిక ఎమ్మెల్యే ఇలాకలో ఇలాంటి సంఘటనలు జరగడం గ్రామాలలో అనేకం కానీ పెత్తందారుల భయానికి గ్రామాలలో భయపడి ఏమి చేయలేక దిక్కు చోతని స్థితిలో ఉండిపోతున్నారు

జన్మదిన వేడుకలకు హాజరు కావాలి
నవతెలంగాణ- రాజాపూర్



డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి తన జన్మదిన వేడుకలకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈనెల 26న గంటలకు బాలానగర్ పెద్దయ్యపల్లి చౌరస్తా దగ్గర జరగబోయే నా జన్మదిన వేడుకకు అన్ని మండలాల గ్రామాల ప్రజా ప్రతినిధులు నాయకులు నా యొక్క అభిమానులు ప్రతి ఒక్కరూ హాజరు కాగలరని కోరారు.

ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్



నవతెలంగాణ -మరికల్

మండల పరిధిలోనిగ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ రాజేందర్ రెడ్డి, ప్రచారంలో దూసుకుపోతున్నారు.మరికల్ మండల కేంద్రంలో, మండల పరిధిలోని అప్పంపల్లి, ఎల్లిగండ్ల, రాకొండ, గ్రామాలలో బిఆర్ఎస్ స్థానిక నాయకులు జడ్పీ వైస్ చైర్మన్ సురేఖ అనిమిరెడ్డి, ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డిని, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సురేఖ రెడ్డి కోరారు. కార్యక్రమంలో పలు గ్రామాలలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లంబడి తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి వై కృష్ణారెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి, గ్రామ ప్రెసిడెంట్ శ్రీనివాస రెడ్డి, అనంతరెడ్డి, రాజమూరు కొండారెడ్డి, గొల్ల రాజేష్, రాకొండ ఉపసర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, వైన్స్ నరహరి, ఆంజనేయులు, ఎలిగేళ్ల మాజీ ఎంపిటిసి హనుమంతు , బిఆర్ఎస్, యువనాయకులు ప్రచారంలో తదితరులు పాల్గొన్నారు.

ఇది తెలంగాణ 'విజయ' దశమి



నవతెలంగాణ- వనపర్తి

ఇది తెలంగాణ విజయ దశమి అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. విజయదశమి సందర్భంగా వనపర్తి పాతబస్టాండ్ నుండి నల్లచెరువు వరకు వనపర్తి సంస్థానాధీశులతో కలిసి కాలినడకన వెళ్లి జమ్మి వృక్షానికి మంత్రి నిరంజన్ రెడ్డి పూజలు చేశారు. అనంతరం ప్రజలందరికీ జమ్మి పెట్టి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెచ్చుకున్న తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నా మన్నారు. పదేళ్ల తెలంగాణ విజయాలే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రచార అస్త్రాలని మంత్రి చెప్పారు. ప్రభుత్వ పథకాలను, చేసిన అభివృద్ధిని, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రతి కార్యకర్త, నేత ప్రతి గడపకూ తీసుకెళ్లాలని ఈ సందర్భంగా కోరారు. విద్య, వైద్యం, విద్యుత్, వ్యవసాయం, పారిశ్రామిక, ఉపాధి రంగాలలో తెలంగాణను దేశంలో అగ్రభాగాన నిలిపామన్నారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో వనపర్తి వందేళ్ల భవిష్యత్తుకు బాటలువేశామన్నారు. లక్ష ఎకరాలకు సాగునీరు తీసుకువచ్చామన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా 64 మినీ ఎత్తిపోతల పథకాలతో మిట్ట ప్రాంతాలకు సాగునీరు అందిస్తున్నా మన్నారు. ఇంజనీరింగ్, మెడికల్, నర్సింగ్, మత్స్య, వ్యవసాయ కళాశాలలను తీసుకువచ్చామన్నారు. ప్రతిష్టాత్మకంగా ఐటీ టవర్ నిర్మించుకోబోతున్నామన్నారు. వనపర్తి ప్రజల చిరకాల వాంఛ రోడ్ల విస్తరణ పూర్తిచేశామన్నారు. ప్రతి తండాకు, ప్రతి గ్రామానికి రహదారులు నిర్మించామన్నారు. చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు మరోసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని మంత్రి నిరంజన్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రజలు ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



అంగరంగ వైభవంగా దసరా
నవతెలంగాణ -బాలానగర్

బాలానగర్ గ్రామంలో సోమవారం దసరా పండుగ ను ప్రజలు ఘనంగా దసరా పండుగను జర్పుకున్నారు. గ్రామ ప్రజలు.గ్రామ రచ్చకట్ట నుండి గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి గారు,డిప్యూటీ సర్పంచ్ గిరిధర్ రావు ,గ్రామ పెద్దలు,చిన్నారులు, యువకులు బ్యాండ్ మెలాలతో భవాని మాత ఆలయం వద్ద ఏర్పాటు చేసిన జమ్మి చెట్టు కు పూజలు చేసి,ఒకరికి ఒక్కరూ దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి ,డిప్యూటీ సర్పంచ్ గిరిధర్ రావు ,గ్రామ పెద్దలు గుడిసెల యాదయ్యా ,బిక్షపతి , ఆచారి ,పెద్దలు గోపాల్ రావు ,చక్రం ,శ్రీకాంత్ రెడ్డి , పూట్టల జంగయ్య యాదవ్ ,వజ్రలింగం నరేన్ రెడ్డి పాల్గొన్నారు.



సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత కోసమే ఫ్లాగ్ మార్చ్

- జిల్లా ఎస్పీ హర్షవర్ధన్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఓటర్లలో నమ్మకాన్ని కలిగించడానికి ఓటింగ్ ప్రశాంతంగా జరిగేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నుంచి రెండు ఐటిబిపి కంపెనీలతో పట్టణం లో 10 కిలోమీటర్ల మేర పోలీస్ ప్రధాన కార్యాలయం నుంచి గడియారం చౌరస్తా, డీఎండీహెచ్ ఓ ఆఫీస్, రామ మందిర్ చౌరస్తా, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, భగీరథ కాలనీ కమాన్, పసుల కృష్ణారెడ్డి గార్డెన్, ఎస్ ఎస్ గుట్ట, న్యూ టౌన్, బస్టాండ్ మీదుగా తెలంగాణ చౌరస్తా వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఓటర్లలో నమ్మకాన్ని కల్పించడానికి, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడంతోపాటు, శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా పట్టణంలోని పది కిలోమీటర్ల మేర ఫ్లాగ్ మార్చు కోసం నిర్వహించామన్నారు. ఫ్లాగ్ మార్చ్ విధి నిర్వహణలో ఒక భాగం ఓటర్లలో ముఖ్యంగా నమ్మకాన్ని కలిగించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడడం పోలీసుల బాధ్యత అన్నారు. ప్రజలు రాజకీయ పార్టీలు ప్రతి ఒక్కరూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకారం అందించాలని, ఎన్నికలకు ఆటంకం కలిగించే చర్యలను తాము ఉపేక్షించేది లేదని, పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూనే తమ విధి నిర్వహణ పట్ల బాధ్యతా యుతంగా వ్యవహరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని డీఎస్పీ,పీసీఐ లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



'పంటలు' ఎండిపోయే..

ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు సాగు చేసిన పంటలు వర్షాలు సకాలంలో రాకపోవటంతో రైతులు సాగుచేసిన మొక్కజొన్న, జొన్న ,కంది ,పత్తి తదితర పంటలు ఎండిపోవటంతో రైతులు దిగాలు చెందుతున్నారు. ఇక్కడ పంటలు ఎండిపోయే పట్నంలో పని దొరకకపోతే ఇబ్బందులు ఎదుర్కొంటామని పట్నంలో పనిచేసే పాలమూరు కూలీలు తిరుగు ప్రయాణం అవుతున్నారు

- పదండి బాబు పట్నానికి
- వేసిన పంటలు ఎండిపోయే
- ఎండిపోయిన పైర్లు
- పశువులకు మేపుతున్న పంటలు

నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలలో. 20 గిరిజన తండాలలో ఉన్న ప్రజలు ఎక్కువగా పట్నంలో మేస్త్రిరి .కూలీ కాడికి వెళ్లి. ఆటో డ్రైవర్. అడ్డకూలీల పని చేస్తూ ఉంటారు .గ్రామాలలో కేవలం తల్లిదండ్రులు ఉంటారు. భార్య పిల్లలతో సహా పట్నంలో పనిచేస్తూ జీవనం గడుపుతున్న ప్రజలు సోమవారం దసరా పండుగను పురస్కరించుకొని గ్రామాలకు వచ్చి అరకురాగా పండగ జరుపుకొని తల్లిదండ్రులను విడిచిపెట్టి వెళ్లే సంఘటనలు మహబూబ్నగర్ జిల్లాలో ఎక్కువగా ఉన్నాయి ప్రభుత్వం ఎన్ని ప్రకటనలు చేసిన రైతులకు నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో ప్రభుత్వ మిచ్చే ప్రోత్సాహక రుణం సరిపోకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా పట్నం పనులకు పయనం అవుతున్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో రైతులు వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని అధిక ధరలకు విత్తనాలు తెచ్చి వర్షాధారానికి ఆధారపడి పంటలు సాగు చేశారు చేసిన పంటలు ఎండిపోవటంతో దక్షిణ తెలంగాణ మాత్రం మహబూబ్నగర్ జిల్లాలో కరువు నెలకొన్నది కేవలం బోరుబావుల కింద ఆధారపడిన రైతులు వరి సాగు చేసుకుంటున్నారు.



నవతెలంగాణ
వనపర్తి
బుధవారం | అక్టోబర్ 25. 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-మదనాపురం

ప్రచారం నిర్వహించేటప్పుడు ప్రజలకు బిఆర్ఎస్ పథకాల అమలు తీరుపై,అభివృద్ధి అంశాలపై వివరించాలని దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.మదనాపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రచారంలో ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు.ఇతర పార్టీల నాయకులు వచ్చి మభ్యపెట్టే ప్రయత్నాలు ఎన్ని చేసినా వాటిని నమ్మే పరిస్థితిలో జనాలు లేరన్నారు.మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, ప్రజా సంక్షేమం పూర్తి స్థాయిలో జరుగుతుందని వెల్లడించారు.ఎక్కడికెళ్లినా బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు అండదండలు కల్పిస్తున్నారని సూచించారు.కార్యక్రమంలో ఎంపిపి జన్ను పద్మావతివెంకట్ నారాయణ,జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, సర్పంచ్ రామ్ నారాయణ,జిల్లా రైతు బంధు సభ్యులు రవీందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బిట్లి యాదగిరి,మాజీ అధ్యక్షులు వడ్డే రాములు, ప్రధాన కార్యదర్శి భూపని మాసన్న,యూత్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ, నాయకులు వాసిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి,మాసన్న యాదవ్,రంగన్న, పాల్గొన్నారు.

వెంకటేష్ కు ఘన నివాళి



నవతెలంగాణ వీపనగండ్ల

మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన గాడ మౌని, చెందిన వెంకటేష్ ఆదివారం రోజు ఒక రైతు వ్యవసాయ పనుల్లో పిచికారి చేసేందుకు కూలి వెళ్లడం జరిగింది అస్వస్థకు గురి కావడంతో వీపనగండ్ల ప్రాథమిక ఆసుపత్రికి తీసుకెళ్లాగా అక్కడి నుంచి పెబ్బేరు ఆసుపత్రికి తరలించడం జరిగింది, చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది సోమవారం రోజు విషయం తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు వెంకటేష్ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పెంటయ్య మాజీ గొర్రెల కాపరుల సంఘం గ్రామ అధ్యక్షులు చుక్క, కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి వెంకటస్వామి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా దండు శ్రీను

నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన కన్వీనర్లు ఎన్నుకోవడం జరిగింది. ఆత్మకూరు మండల అధ్యక్షుడుగా దండు శ్రీనివాసులు, మండల కన్వీనర్లుగా రేవల్లి శ్రీనివాసులు, దండ రామకృష్ణ , కృష్ణను ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి సమావేశము నందు విశ్వరూప మహాసభ అక్టోబర్ 31న కొత్తకోట మండల కేంద్రానికి రానున్నదని ,ఇట్టి రథయాత్ర జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో గద్వాల కృష్ణ, గంధం గట్టయ్య, ఏకే కురుమూర్తి ,కర్రె శ్రీను, జానకి రాములు పాల్గొన్నారు

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని తూముకుంట గ్రామంలో ఇటీవల సంకటి లాలమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది బాధిత కుటుంబ సభ్యులు హనుమయ్య ను తూముకుంట గ్రామ సర్పంచ్ మనస మౌలాలి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పలుస రాముడు, బొరెల్లి స్వామి, మేకల చిన్నస్వామి, పరామర్శించారు సర్పంచ్ పదివేల రూపాయలు, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు పదివేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా సంగినేనిపల్లి గ్రామంలో రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మీసాల రామస్వామి చనిపోవడం జరిగింది మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు పంపిన పదివేల రూపాయలను బాధిత కుటుంబా నికి, ఈ విధంగా గ్రామానికి చెందిన మీసాల రాము అనారోగ్యంతో బాధపడడంతో ఆరోగ్య ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు, గ్రామానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న బొరెల్లి జ్యోతి 5000 రూపాయలు ఎంపీటీసీ లా ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్, సర్పంచ్ మౌలాలి, వికలాంగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల, మోహన్, జర్నలిస్ట్ కార్తిక్, మాజీ సర్పంచ్ వీరయ్య గ్రామ నాయకులు చిన్నారి డి రాంరెడ్డి మీసాల కురుమయ్య మీసాల రమేష్ మీసాల రాములు, మీసాల రాజు , జగదీష్ మీసాల కర్ణాకర్ మీసాల రామకృష్ణ మీసాల విశాల్ మీసాల జయరాం తదితరులు పాల్గొన్నారు

సొంత ఖర్చులతో ముఖ ద్వారం ఏర్పాటు

- ప్రారంభించిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి సత్యన్న తన స్వంత ఖర్చులతో దుప్పల్లి గ్రామ ప్రారంభంలో కురుమూర్తి స్వామి ముఖ ద్వారాన్ని ఏర్పాటు చేశారు.దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులతో కలిసి ప్రత్యేక పూజలు చేపట్టారు.అనంతరం ముఖ ద్వారాన్ని ప్రారంబించి సత్యన్నను అభినందించారు. కార్యక్రమంలో జడ్పిటీసి కృష్ణయ్య యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి,సర్పంచ్ శివ శంకర్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు యాదగిరి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ, నాయకులు, గ్రామస్తులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



అప్రమత్తంతో అదుపుతప్పిన కారు

• ముగ్గురికి తీవ్ర గాయాలు..ఆస్పత్రికి తరలింపు

నవతెలంగాణ- మదనాపురం

మదనాపురం మండలంలోని నెల్విడి గ్రామ శివారు ప్రదాన రోడ్డుపై వెళ్తున్న కారు అదుపుతప్పడంతో అందులోని ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.స్థానిక పోలీసుల వివరాల ప్రకారం... పెబ్బేరు మండలానికి చెందిన విజయ భాస్కర్ తన కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం నాడు మక్తల్ వైపు స్పీడుగా వెళ్తుండగా %ూ32జు%1089 నెంబర్ గల కియా కారు అదుపుతప్పి కొంత దూరం వరకు ఎగిరిపడటంతో ముందరున్న ఇంజను పూర్తిగా నాశనం అయిందన్నారు.అందులో ఉన్న విజయ్ భాస్కర్,ఆయన బార్య కవిత, కూతురు అక్షయకు తీవ్ర గాయాలయ్యాయన్నారు.అంబులెన్స్ సహాయంతో మెరుగైన వైద్యం కోసం వనపర్తి ఆసుపత్రికి తరలించినట్లు సూచించారు.



నాయకుల మాట లక్ష్య మెజారిటీ.. ఓటరు నోటా మార్పు

- ఇద్దరు ఉద్యమకారుల మధ్య పోటీ గెలుపు ఎవరిదో ?
- అభివద్ధిని నమ్ముకున్న బి.ఆర్.ఎస్
- దౌర్జన్యాలు, భూకబ్జాలే మా గెలుపు అంటున్నా కాంగ్రెస్
- ఉనికి కోల్పోతున్నబీజేపీ
- కీలకం కాబోతున్న వామపక్షాల ఓట్లు

టిఆర్ఎస్ లో అసమతి లేని తిరుగులేని పాలన... మనుషుల కళ్ళకు అందంగా కనిపించే అభివద్ధి దశ్యాలు ఒకవైపు. 9 సంవత్సరాల లో పట్టణ పౌరులు క్షణక్షణం భయం, గల్లీలలో కనిపించని గల్లీలలో కనిపించని అభివద్ధి మరోవైపు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ముందు వరుసలో నిలబడిన వ్యక్తి... రాష్టం ఆవిర్భవించే సమయంలో ఉద్యమానికి వ్యక్తి మధ్య 2023 ఎన్నికల సమరం ప్రారంభమైంది. ఇద్దరు ఉద్యమకారుల మధ్య జరుగుతున్న ఈ ఎన్నికలలో గెలుపు ఎవరిదో మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఉమ్మడి పాలమూరు జిల్లా ఎన్నో ఏళ్లగా కష్టాలు సుఖాలను చూసి వస్తున్న నియోజకవర్గ మదిలో ఏముందో ఎన్నికల్లో పోటీ పడుతున్న నాయకులకు పంతు చిక్కడం లేదు. సుదీర్ఘ పోరాటం ద్వారా సాధించుకున్న తెలంగాణ నేడు పోరాటాలంటే అణచివేతను చూస్తున్నాం. పాలకులు ఇచ్చిందే పుచ్చుకోవాలి కానీ కోరికలు పోవద్దు అంటున్న టిఆర్ఎస్ పార్టీ. ఏ నియోజకవర్గంలో రాష్ట్రం ఏర్పడిన తర్వాత రోడ్లు చౌరస్తాలు చూడడానికి అందమైన దశ్యాలే. జిల్లా అధికారుల సముదాయానికి కొత్తగా నిర్మించిన కలెక్టర్ కార్యాలయంలోకి అన్ని శాఖలు తరలి వెళ్ళిన తర్వాత ఖాళీగా ఉన్న భవనాలు అధికార పార్టీ నాయకులే కబ్జాలు చేస్తున్నారని కాంగ్రెస్ బిజెపి పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు. చట్టంలో ఉన్న లసుగును ఉపయోగించుకొని అతి తక్కువ ధరకే 90 ఏళ్ల తీసుకొని ప్రభుత్వ ఆస్తులను కబ్జాలు చేస్తున్నారంటూ పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. అడిగిన వ్యక్తులను ప్రశ్నిస్తున్న గొంతులను రక్షక బట్టలతో అక్రమ కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వచ్చిన కొద్దిపాటివి కూడా అధికార పార్టీ నాయకులకి దక్కాయి కానీ సామాన్య ప్రజలకు అందిన దాఖలు లేవు. దేవాదాయ భూములు మొదలుకొని శిఖం భూములు పేమెంట్ కేసుల భూములను కూడా అధికార పార్టీ నాయకులు వదలడం లేదంటే ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో లక్షల రూపాయలు చేతులు మారి కొంతమంది నాయకులు జైలుకెళ్ళిన ఘటనలు ఈ నియోజకవర్గంలో కనిపించాయి. ముందస్తుగాని అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న వ్యక్తులు కేసుల నుంచి బయటి పడేందుకు బదిలీలు చేసుకొని పోగా అధికార పార్టీకి అత్యంత సన్నితుడి కుమారుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఇక్కడనే జరిగింది. భూముల మధ్య గెట్ తగాదాలు జరిగిన ఇండ్ల మధ్య ప్లాట్ల పంచాయితీలు జరిగిన పోలీసులు కేసులు నమోదు చేసి విచారణ చేయడంలో అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించి సామాన్యులను వేధిస్తున్నారని చర్చ ఈ పట్టణ ప్రతి ఓటరుకు తెలుసు. నేటికీ ఎన్నికల కోడ్ పోసినా అధికార పార్టీ నాయకులు ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రభుత్వ పథకాల మంజూరు వారములు ఓటర్లకు అందిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 2,24000 ఉన్నాయి. 80% ముదిరాజులు 60 శాతం మైనార్టీలు ఉన్నారు. ఈ మధ్యకాలంలో ఈ రెండు వర్గాల కిందిస్థాయి నాయకులను అనేక ఇబ్బందులకు గురి చేశారని నాయకులు అంటున్నారు. వీరిని మచ్చిక చేసుకునేందుకు అధికార పార్టీ నాయకులు చాలా కష్టపడుతున్నారు. ఇక్కడ ప్రతిపక్ష పార్టీలకు నాయకులే లేరని మేము చేసిన అభివద్ధి మా నాయకుడిని మూడోసారి లక్ష మెజార్టీతో ప్రజలు గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని క్రింది స్థాయి నాయకులు చెప్పుకొస్తున్నారు. మరో కోణంలో చూస్తే తెలంగాణ ఉద్యమం జరుగుతున్న సమయంలో ఉప ఎన్నిక వచ్చినప్పుడు ఇక్కడ పోటీ చేసి రెండు సంవత్సరాలు పాలన అందించిన వ్యక్తి కాంగ్రెస్ తరపున బరిలోకి ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రూపొందించిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి విస్తతంగా తీసుకెళుతున్నారు. సుదీర్ఘ తెలంగాణ పోరాటంలో నీళ్లు, నిధులు, నియామకాలు నినాదం ఒక కీలక భూమిక పోషించింది. ఇక్కడ ప్రాంత ప్రజల సుదీర్ఘ ప్రజల కోరికను తీర్చేందుకే కాంగ్రెస్ పార్టీ కి నష్టం జరిగిన తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చామని ప్రచారం చేస్తున్నారు. గడచిన 10 సంవత్సరాల పాలనలో ఎక్కడ ఈ మూడు అంశాలు నెరవేరలేదని కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రజల్లోకి తీసుకుపోతుంది. అందుకే కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను అభివద్ధి చేసేందుకు 6 గ్యారెంటీలను రూపొందించామని అధికారంలోకి రాగానే తూచా తప్పకుండా అమలు చేస్తామని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే వ్యక్తి రెండు సంవత్సరాల పాలనలో ఇక్కడి ప్రాంత ప్రజలను ఇబ్బంది పెట్టలేదని, ప్రశాంతంగా ఉన్నారని, ఆ వ్యక్తిని రంగంలోకి దింపి గెలిచేందుకు సాయశక్తుల పార్టీ శ్రేణులు కష్టపడుతున్నాయి. పట్టణంలో గట్టి పునాది ఉన్న బిజెపి రాష్ట్ర పార్టీ నిర్ణయాలతో క్రింది స్థాయి కేడర్ అంతా ఇతర పార్టీలోకి వలసలు పోతున్నారు. మొదటి జాబితాలో ఈ నియోజకవర్గ అభ్యర్థి పేరును ప్రకటించలేదు. తనకున్న బలాన్ని నిలబెట్టుకునేందుకు పార్టీ కష్టపడుతున్నట్లు పార్టీ నాయకులు చెబుతున్నారు. ఇక కార్మిక కర్షక ప్రజా ఉద్యమాలను నిర్మించి ప్రజల పక్షాన పోరాడే సిపిఎం పార్టీ ఈ ఎన్నికలలో కీలకంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయ్యారని ఆరోపిస్తూ అంగన్వాడి ఆశా వర్కర్లు భవన నిర్మాణ రంగ కార్మికులు ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేవరకు ప్రభుత్వం పై సమ్మె సైరన్ మోగించి హక్కుల కోసం పోరాటాలు నడిపించారు. పార్టీకి అనుబంధంగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల ఓట్లు ఈ ఎన్నికల్లో కీలకంగా మారనున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా పోటీ పడుతున్న ఇద్దరు వ్యక్తులు ఉద్యమకారులే. ఇద్దరు ఈ ప్రాంత ప్రజలకు తెలుసు. పాతతరం ఉద్యమకారుని ఆదరిస్తారా లేక ఉద్యమ సమయంలో ముందుకు వచ్చి పాలిస్తున్న నాయకుని ఆదరిస్తారా చూడడానికి ఇంకా మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.



మేనిఫెస్టోలో ముస్లింలను విస్మరించిన బీఆర్ఎస్

• తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాషా

నవతెలంగాణ-వనపర్తి

పదేళ్లగా ముస్లింలను దగా చేసిందే కాక, ఇటీవల ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోలో బీఆర్ఎస్ పార్టీ పూర్తి గా ముస్లింల సంక్షేమాన్ని విస్మరించిందని తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. 'గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ముస్లింలు తీవ్రంగా దగా పడ్డారు. ముస్లింలకు ప్రతీ రమజాన్‌లో ఇఫ్తార్ ఇచ్చి, ఇఫ్తార్ ఖావో సబ్ కుచ్ భూల్ జావో అంటూ మభ్య పెట్టారని విమర్శించారు. ముస్లింల సంక్షేమాన్ని విస్మరించడం సరికాదని, అనేక మార్లు హెచ్చరించినా కేసిఆర్ పట్టించుకోలేదన్నారు. ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టోలో ముస్లింలకు ఎలాంటి పథకాలు ప్రకటించకుండా అవమాని ంచారన్నారు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 'రెండు సార్లు గంపగుత్తగా ఓట్లు వేయిం చుకుని అధికారంలోకి వచ్చి. మోసం చేసిన సీఎం కేసీఆర్ కు 16శాతం ఉన్న ముస్లింలు ఈసారి తగిన బుద్ధి చెప్పాల న్నారు. బీఆర్ఎస్, బీజేపీ రెండూ పరస్పర సహకారం కోసం రహస్య ఒప్పందం చేసుకున్నాయి. ఇవి రెండూ ఒకటే. మతతత్వ పార్టీతో ఒప్పందం చేసుకొని, సెక్యులర్ తెలంగాణను బలిపెడతారా ?" అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ ముస్లింలకు చేసిన అన్యాయాల గురించి బీఆర్ఎస్ నాయకులకు ముస్లింలు ప్రశ్నలు సంధించాలి. గత పదేళ్లలో ఏమీ చేయకుండా, మూడోసారి ఎన్నికల్లో ఓట్లు ఎలా వేయాలి" అని అన్నారు "ముస్లింలు తమ ఓటు చీలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఒక్క అభ్యర్థికే వేసి ముస్లింల ఓటు పవర్ చూపెట్టాలి" అని అన్నారు. . "ముస్లిం స్త్రీలుగా ఈ ఎన్నికల్లో సరైన ఆలోచన చేయాలి. అందరూ తప్పకుండా ఓటు వేయాలి. అమ్మాయిల విద్యకు, సమానత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలి" అని అన్నారు.



ఆలయంలో ఎమ్మెల్యే దసరా పూజలు



నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి గ్రామ నాయకులతో కలిసి విజయ దశమి వేడుకలను పురస్కరిం చుకుని ఆంజనేయ ఆలయంలో ప్రతిష్ఠించిన కనకదుర్గ అమ్మవారి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కురుమూర్తి దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి,నాయకులు అనిమోని మాసన్న యాదవ్ అధ్వర్యంలో గ్రామస్తులు కలిసికట్టుగా ఎమ్మెల్యే ఆలకు పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు.అదే విధంగా గ్రామస్తులు గ్రామం గుండా దుర్గ మాతను ఊరేగిస్తూ భజనలతో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో యువకులు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా విజయదశమి వేడుకలు



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో విజయదశమి వేడుకలలో ఘనంగా నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే విజయదశమి పండుగను ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతర మైదానంలో విజయదశమి చాలా భాగంగా ఆయుధపూజ జమ్మి చెట్టుకు పూజ నిర్వహిం చారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, కౌన్సిలర్లు రామకృష్ణ, చేన్నయ్య, కోఆప్షన్ సభ్యులు టిఆర్ఎస్ నాయకులు, మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, మాజీ వార్డ్ మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు, పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల కేంద్రంతో పాటు గోవర్ధనగిరి, గోపాల్‌దిన్నె, కల్వరాల్ల, పుల్గర్‌చర్ల, తూముకుంట పలు గ్రామాలలో దసరా పండుగను ఆ గ్రామాల ప్రజలు ఆ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి పండుగను ఘనంగా జరుపుకున్నారు.

మదనాపురం : మదనాపురం మండలంలోని అజ్జకొలు గ్రామంలో నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ఘనంగా నిర్వ హించారు. తొమ్మిది రోజుల పాటు కొలువైన దుర్గ మాతకు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేపట్టి మొక్కులు తీర్చుకు న్నారు. బొడ్డెమ్మలు, కోలాటాలతో అంగరంగా వైభవంగా ఊరేగింపు చేసి అమ్మవారిని నిమజ్జనం చేశారు. ఆదేవిదం గా మదనాపురంలో పెద్దమ్మ, చిన్నమ్మ శాలలో ఆర్యవైశ్య ప్రజలు విశిష్ట పూజలు చేపట్టారు. వేద పండితులు గోపిస్వామి, రామబ్రహ్మం చేతుల మీదుగా జలాభిషేకాలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మైలారం ఉమామహేశ్వర రిజర్వాయర్..

- నష్టపోయే రైతులు ప్రజల అభిప్రాయం తెలుసుకోరా?
- ఓట్లు అడగవస్తే నిలదీసి అడుగుతాం
- పైలాన్ ప్రారంభోత్సవం పై అనుమానం
- భూములు గ్రామాన్ని వదులుకోము



మండల పరిధిలోని మైలారం గ్రామ ఉత్తర దిశగా ఉన్న మైలారం గుట్ట నుండి తూర్పు దిక్కు సుమారు ఐదు కిలోమీటర్ల మేర దూరంలో ఉన్న గుడిబండ శివాలయం కలుపుతూ రిజర్వాయర్ నిర్మాణం జరుగుతుందని.. దీంతో మైలారం గ్రామం పూర్తిగా వేరే చోటికి మార్చుతారని పుకార్లు మారుమోగుతున్నాయి. గ్రామస్తులు గ్రామాన్ని ఖాళీ చేయాలని వేరే చోటికి నష్టపరిహారంతో మార్చుతారని ప్రజలు ఆందోళన చెందుతూ చర్చించుకుంటున్నారు. రిజర్వాయర్ నిర్మాణం పట్ల గ్రామస్తులకు సరైన అవగాహన కల్పించవలసిన అధికారులు ప్రజా ప్రతినిధులు తమంతట తామే మౌనంగా ఉండడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ -బల్మూరు

రిజర్వాయర్ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి రూ. 15 34 కోట్ల వ్యయతో ప్రభుత్వం నిధులు కేటాయించిందని దీంతో అచ్చంపేట నియోజకవర్గంలో సాగునీటి సమస్య తీరుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణం 2.5 టిఎంసిల నీటిని విలువతో ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందని ఇందుకు సంబంధించి సర్వేలు సైతం పూర్తి అయ్యాయని అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రకటిస్తున్నారని ఇది సరైనది కాదని గ్రామస్తులు తెలిపారు. ఇదిలా ఉండగా పూర్తిస్థాయి అనుమతులు లభించలేదని ఇది కేవలం ఈ ప్రాంత ప్రజలను రైతులను భయభ్రాంతులకు గురిచేయడమని మైలారం గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు మరియు ఇతర గ్రామాల ప్రజలు అంటున్నారు. ప్రాజెక్టు నిర్మాణం జరిగితే మైలారం గ్రామం తో పాటు బల్మూరు కొండనాగుల కంబగిరి గ్రామాల రైతుల వ్యవసాయ భూములు సైతం కోల్పోతారని కావున ప్రాజెక్టు నిర్మాణానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అంటున్నారు. భూములు నష్టపోయే రైతులను ఏమాత్రం సంప్రదించకుండా అధికారులు నాయకులు ఇష్టం వచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారని ఇది ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ రిజర్వాయర్ని నిర్మించడంలో ప్రధానంగా బల్మూరు మండల రైతాంగం ప్రజలు ఎక్కువ మొత్తంలో నష్టపోతారని ప్రజల మనోగతం కనీసం తెలుసుకోకుండా అచ్చంపేట ఎమ్మెల్యే వ్యవహరించడం పట్ల పరిసర ప్రాంతాల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు సైతం నిరసన వ్యక్తం చేస్తున్నారు. భూములు నష్టపోయే రైతులను అందరితో వారి అభిప్రాయాలను తెలుసుకుని ప్రాజెక్టు లిఫ్టులకు ప్రారంభోత్సవాలు చేయవలసి ఉందని తన ఇష్టానుసారం ఎమ్మెల్యే వ్యవహరిస్తే ప్రజల ఆగ్రహం గురవుతారని చరిస్తున్నారు.

అచ్చంపేట నియోజకవర్గానికి సాగునీరు చేస్తామని ఈ క్రమంలో బల్మూరు మండలంలోని మైలారం గ్రామాన్ని పూర్తిగా తుడిచి పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆ గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వచ్చిన ప్రతి వారిని నిలదీసి అడుగుతామని కనీసం మా గ్రామస్తులతో ఎవరితో చర్చించకుండా చర్చలు జరపకుండా ప్రాజెక్టు నిర్ణయం ఎలా తీసుకుంటారని అడుగుతామని వారు అంటున్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి గ్రామస్తులతో గాని గ్రామ సర్పంచ్ తో గాని ఎలాంటి సంప్రదింపులు జరపలేదని గ్రామ సర్పంచ్ తెలుపుతున్నారు. రాబోయే ఎన్నికల్లో తమ వ్యతిరేకనుతో ప్రదర్శిస్తామని వేరే పార్టీ అధికారంలోకి వస్తే ప్రాజెక్టు పనులను నిలిపివేసేలా చర్యలు తీసుకునేందుకు ఒత్తిడి తెస్తామని హెచ్చరించారు.

ప్రాజెక్టు పైలాన్ ప్రారంభోత్సవం మైలారం గ్రామంలో చేయకుండా అచ్చంపేటలో చేసుకోవడంపై మైలారం గ్రామంలో ప్రజల నిరసన ఎదుర్కోవాల్సి వస్తుందని అచ్చంపేటలో పైలాన్ ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నవమాత్రంగా చేసుకున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రజలకు పెద్ద ఎత్తున వ్యతిరేకత ఉన్నందున విషయం తెలిసే మంత్రులు బహిరంగ సభకు హాజరు కాలేదని మైలారం గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. బహిరంగ సభను వాయిదా వేసి ఎమ్మెల్యే తానే స్వయంగా పైలైన ప్రాజెక్టును ప్రారంభోత్సవం చేసుకున్నారని ఇది మైలారం గ్రామస్తులకు నిరసన కార్యక్రమాన్ని వారు అంటున్నారు. మైలారం గ్రామస్తులను చుట్టుపక్కల రైతులను ఆందోళనకు గురి చేసేందుకే ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకే ఇలాంటి తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని మైలారం గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మైలారం గ్రామాన్ని మా భూములను మేము వదులుకోమని ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ప్రారంభించేందుకు వచ్చే అధికారులు సిబ్బందిపై తాము అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నారు. మా గ్రామం పక్కన రిజర్వాయర్ గాని లిఫ్ట్ ఇరిగేషన్ గాని పెట్టకుండా మా గ్రామానికి గొలుసుకట్టు చెరువులు చుట్టూ ఉన్నాయని బల్మూరు కొండనాగుల గ్రామాల రైతులకు కూడా చెరువులు ఉన్నాయని కాలువల ద్వారా చెరువులు నింపినట్లైతే రైతులకు పెద్ద ఎత్తున నష్టం జరగదని కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి మైలారం వద్ద రిజర్వాయర్ పనులను నిలిపివేయాలని లేనిచో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

జర్వాయరును ఆపాలి

మైలారం గ్రామ సర్పంచ్ ఎల్లికంటి శ్రీనివాసులు



గ్రామానికి ఎమ్మెల్యే వచ్చిన సందర్భంలో రిజర్వాయరును ఆపాలని కోరాము. ఇప్పటికి కూడా రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి నాకు ఎలాంటి నోటీసులు గాని సంబంధిత పత్రాలు గాని అందలేదు. ప్రజలు ప్రాజెక్టును అడ్డుకునేందుకు ఒక్కటై తిరగబడదామని అంటున్నారు. గొలుసు కట్టు చెరువులు నింపి కాలువలు తీసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి. 17 వందల ఎకరాల రైతులు నష్టపోతారు. ప్రాజెక్టు కన్నా కాలువలే చాలా ఉత్తమం. బల్మూరు కొండనాగుల మైలారం గ్రామాల ప్రజల రైతుల మనోగతాన్ని తెలుసుకోవాలి.

కాంగ్రెస్‌లో చేరిన కొవ్వూరు రాకేష్



వెల్దండ : మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కొవ్వూరు రాకేష్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షు లు ఏనుముల రేవంత్‌రెడ్డి సమక్షంలో మంగళ వారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ఎమ్మె ల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపు కోసం పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం..



వెల్దండ : మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన పల్లేమోని బాలకిష్టయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. సింగిల్ విండో వైస్ చైర్మన్, కాంగ్రెస్ యువ నాయకులు సంజీవ్ యాదవ్ మంగళవారం గ్రామస్తుల ద్వారా మృతుని కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీశైలం, కుటుంబ సభ్యులు యాదగిరి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

యువతను ఆకట్టుకుంటున్న యశ్వంత్



ఉప్పునుంతల : మండలంలోని రాయిచెడు గ్రామంలో దసరా పండుగ సందర్భంగా రాత్రి గ్రామానికి చేరుకొని కనక దుర్గ మాతను దర్శించుకున్న డాక్టర్ చిక్కుడు యశ్వంత్ దుర్గా మాత ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలు యువత చిక్కుడు వంశీకృష్ణ తనయుడు యశ్వంత్ రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ శాలువా కప్పి అభిమానులు ఆహ్వానిం చారు. గ్రామంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను వీడి యశ్వంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ కండువా కప్పి సాధార ణంగా పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామంలో సందడి వాతావ రణం నెలకొంది యశ్వంతు మొట్ట మొదటిసారిగా గ్రామానికి రావడం పట్ల యువత గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

నార్లాపూర్‌లో ట్రాక్టర్ల రివర్స్ పోటీలు



కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండలం నార్లాపూర్ గ్రామంలో దసరా పండుగ సందర్భంగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సహకారంతో గ్రామ సర్పంచ్ మనెమోని చిట్టమ్మ వెంకటయ్య ఆధ్వర్యంలో ట్రాక్టర్ల రివర్స్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ పోటీలలో యువ రైతులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.2వేలు జింకల మల్లేష్, రెండవ బహుమతి రూ.1500 పుట్ట అంజి, మూడవ బహుమతి రూ.1000 నేరముని ఆంజనేయులుకి అందజేశారు. కార్యక్రమంలో మన్యపు రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, శివుడు, స్వామి, శ్రీనివాస్, బాబు, మాధవ్, రాముడు, కురుమయ్య పందు నాయక్, సూర్య నాయక్, లాలూ నాయక్, కార్యనిర్వాహకులు మహేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



తాడూరు : మండల పరిధిలోని ఐతోల్ మెడిపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇచ్చి బీఆర్ఎస్ పార్టీలో చేరిన గ్రామాల యువకులు బుద్ధరం సైదులు, రమేష్, విజయ్, నెంట ప్రదీప్, బుద్దరం శేఖర్, మహేష్, శివలింగం, ఆనంద్, రైతులకు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఐఎన్‌టీయుసీ మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్



ఊరుకొండ : ఐఎన్‌టీయుసీ మండల అధ్యక్షునిగా మండలంలోని ఇప్పపహాడ్ గ్రామానికి చెందిన మాదారం శ్రీనివాస్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా నియమించారు. మంగళ వారం జిల్లా కేంద్రంలో డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, ఐఎన్‌టీయుసీ జిల్లా అధ్యక్షులు డైలీ శ్రీనివాస్‌ల చేతుల మీదుగా నియామకపత్రం అందుకు న్నారు. తన నియమాకాన్ని కృషి చేసిన పార్టీ నాయకు లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

వ్యక్తి హఠాన్మరణం

నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రానికి చెందిన యాపచెట్టు బాలస్వామి అనే వ్యక్తి మంగళవారం హఠాన్మరణం చెందాడు. మృతుడికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. అయితే మృతుడి భార్య గత రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో పిల్లలు అనాథలుగా మిగిలిపోయారు. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి భరోసా కల్పించారు. ఉండడానికి కూడా పిల్లలకు ఇల్లు లేకపోవడంతో ప్రతి ఒక్కరు వారి కుటుంబానికి తోచినంత సహాయం చేయాలని పలువురు నాయకులను గ్రామస్తులు వేడుకున్నారు

పండుగ సందర్భంగా కబడి పోటీలు



కొల్లాపూర్ : ముక్కిడిగుండం గ్రామంలో విజయదశమి పండుగ సందర్భంగా గ్రామంలో మంగళవా రం స్కూల్ ఆవరణలో స్థానిక క్రీడా కారులతో ఆటల పోటీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామ నాయ కులు డి.వెంకటయ్య కాత్రా వత్ శుక్రు ఎఫ్ఆర్‌సీ కమిటీ మాజీ చైర్మన్ కొబ్బరికాయ కొట్టి ఆటను ప్రారంభించారు. ఆటల్లో గెలుపొందిన క్రీడాకారులకు ముక్కిడిగుండం గ్రామ స్థానిక క్రీడాకారులు మొదటి బహుమతి డి.వెంకటయ్యచే రూ.3వేలు అందజేశారు. రెండో బహుమతి కాత్రావత్ శ్రకు నాయక్ రూ.2వేలు స్థానిక క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పెద్దలు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్, మాజీ ఎంపీటీసీ బోడమ్మ లోక్య నాయక్, మాజీ సర్పంచ్ శారద లోకేష్, మాజీ చైర్మన్ సి.సుధాకర్, శ్రీరాములు, ఓరి మల్లయ్య, టీచర్ చంద్రశేఖర్, భాస్కర్ నాయక్, పాల్గొన్నారు

అచ్చంపేటలో ఏ పార్టీ గెలిస్తే..

రాష్ట్రంలో అదే వస్తుంది..!?

- బల్మూరు ప్రజల బలమైన నమ్మకం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యనే పోటీ

నవతెలంగాణ-బల్మూరు



'అచ్చంపేట నియోజకవర్గంలో ఏ పార్టీ విజయం సాధిస్తే ఆ పార్టీ రాష్ట్రంలో అధికార పార్టీ అవుతుందని బల్మూరు మండల ప్రజల గట్టి నమ్మకం. అలాగే అచ్చంపేట నియోజక వర్గంలోని అన్ని మండలాల ప్రజల నమ్మకం కూడా అంటున్నారు పలు వురు. గతంలో జరిగిన ఎన్నికలను పరిశీలించినట్లయితే ఒక రకంగా ఇదే నిజం అనిపిస్తుంది. నాటి నుండి నేటి వరకు మండలంలో కాంగ్రెస్ కే ప్రజల మద్దతు ఉందని ఈసారి కూడా అచ్చంపేటలో కాంగ్రెస్ విజయం ఖాయ మని కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. అధికారంలోకి వచ్చేది కూడా కాంగ్రెస్సే అంటూ ప్రచారం చేసుకుంటున్నారు. మండలంలో బీఆర్ఎస్ గతంలో కంటే మెరుగైందని మండల ప్రజల మద్దతు మాకే ఉంటుందని అచ్చంపేటలో బీఆర్ఎస్ గెలుస్తుందని ముచ్చటగా మూడోసారి రాష్ట్రంలో అధికారం లోకి వస్తున్నామని బీఆర్ఎస్ నాయకులు చెప్పుకుంటున్నారు. ఇరు పార్టీల వారు ఎవరి ధీమా వారు వ్యక్తం చేసుకుంటుండగా మండల ప్రజల అభిప్రాయ వైనం నవ తెలంగాణ కథనంలో...

అచ్చంపేట ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంలో 1962లో ఎన్నికల్లో అప్పట్లో పటేల్ పట్వారి వ్యవస్థ ఉండేది. బల్మూరుతో పాటు నియోజకవర్గంలో కాంగ్రెస్ మెజారిటీ ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అభ్యర్థి నాగన్న ఎవరో కూడా అంతగా తెలియనప్పటికీ పార్టీపై అభిమానంతో ఓట్లు వేసినట్లు తెలుస్తోంది. మండ లం నుండి అప్పట్లో అధిక ఓట్లు కాంగ్రెస్ పార్టీకి దక్కాన్ని చర్చించుకుంటున్నారు. 1967-72 లో కాంగ్రెస్ అభ్యర్థి పుట్టపాక మహేంద్రనాథ్ ఎన్నికల సమయంలో కూడా బల్మూరు కొండ నాగుల, అనంతవరం, తుమ్మెనపేట, గట్టుమె న్, జినుకుంటా వంటి గ్రామాల్లో వెలమ సామాజిక వర్గం వారు అధికంగా ఉండడంతో కాంగ్రెస్ బలంగా ఉండేదని ఇప్పటికీ చర్చించుకుంటు న్నారు. ఆయా గ్రామాల ప్రజలను కాంగ్రెస్ వైపు ఆకర్షితు లను చేసి మహేంద్రనాథ్‌తో రెండుసార్లు విజయం సాధిం చేందుకు దోహదపడ్డారు. 1978లో ఆర్.ఎం.మనో హర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా కొద్ది కాలానికి 1983లో 85లో తెలుగుదేశంపార్టీ తరఫున మహేందర్‌నాథ్ రెండుసార్లు విజయం సాధించారు. అప్పట్లో తెలుగుదేశంపార్టీ కొత్తగా రావడంతో రెండు అవకాశాలు ఇచ్చారని చర్చించుకుంటు న్నారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థిగా కిరణ్‌కుమార్ గెలువ గా 1994-99లో తెలుగుదేశంపార్టీ తరఫున పి.రాములు రెండుసార్లు ఎన్నికయ్యారు. 2004లో మళ్లీ కాంగ్రెస్ అభ్య ర్థిగా డాక్టర్ వంశీకృష్ణ గెలుపొందారు. 2009లో టీడీపీ అభ్యర్థిగా పి.రాములు మరోసారి గెలుపొందగా 2014-18 ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు విజ యం సాధించారు. ఏది ఏమైనప టికి అచ్చంపేట నియోజ కవర్గంలో మూడవసారి హ్యా ట్రిక్ సాధించినవారు లేరని చెప్పుకుంటున్నారు. మండలంలో కాంగ్రెస్, టీఆర్ఎస్ మధ్యనే గట్టి పోటీ ప్రచారం సాగుతుంది.



మండలంలో 38,768మంది జనాభా ఉండగా 20వేల 97 పురుషులు 18,671 స్త్రీలు ఉన్నారు. 54.21 శాతం అక్షరాస్యత ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ సందర్భంలో ఒకరిని మించి ఒకరు ప్రచారాలు.. చేరికల కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ఓటర్లను ఆకట్టుకునేందు కు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

మండలంలో బీజేపీ, బీఎస్పీ, బీఎల్పీ వంటి పార్టీలు అంతగా ప్రచారంలో ముందుకు దూసుకుపోనప్పటికీ ఈ ఎన్నికలకు మాత్రం వీరు ఇంతే సంగతులు.. అంటూ పలువురు చర్చించుకుంటున్నారు. ప్రజా పోరాటాలలో నిత్యం ముందుండే సీపీఐ(ఎం) లాంటి ప్రజల పార్టీలు ఎన్నికల్లో ఈ ప్రాంతం నుండి పోటీ చేస్తే బాగుండేదని ఆయా సంఘాల నాయకులు, కార్మికులు కోరుతున్నారు. ప్రతి కార్మిక సమస్యకు ముందుండి పోరాటాలు చేసే సీఐటీయూ, సీపీఐ(ఎం) లాంటి పార్టీలు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి తమ సత్తాను చాటుకుంటే బాగుంటుందని పలువురు కోరుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ అచ్చంపేట గెలుపుతో రాష్ట్రంలో అధికార పార్టీని నిర్ణయించవచ్చని మండల ప్రజల అభిప్రాయం ఎంతవరకు నెరవేరుతుందో వేచి చూడాల్సిందే.



ఘనంగా విజయదశమి వేడుకలు



నవతెలంగాణ-వెల్దండ : మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో సోమవారం విజయదశమి పురస్కరించుకొని దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్లు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆలయాల వద్ద శమి పూజలు నిర్వహించి గ్రామ సమీపంలోని జెమ్మి చెట్లకు పూజలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు జెమ్మీ ఆకులు అందించి దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నవరాత్రి వేడుకలలో భాగంగా ప్రతిష్ఠించిన దుర్గా మాత ఆలయాల వద్ద గ్రామస్తుల బతుకమ్మ ఆటలు, కొలటాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు భూపతిరెడ్డి, వెంకటేశ్వర్ రావు, రామకృష్ణ, రేవతీ, అంజయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండల కేంద్రం తిమ్మాజిపేటతో పాటు పలు గ్రామాలలో విజయదశమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మొదటి రోజు సోమవారం విజయదశమి వేడుకల సందర్భంగా గ్రామాలలో తమ తమ వాహనాలకు పూజలు చేయించారు. విజయదశమి సందర్భంగా ఆలయాలకు వెళ్లి మొక్కులు సమర్పించుకు న్నారు. సాయంత్రం వేళలో దేవతామూర్తులను గ్రామం లోని ఆలయం నుండి ఊరి బయట ఉన్న జమ్మి చెట్టు వద్దకు తీసుకువెళ్లి అక్కడ దేవతామూర్తులకు జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. మొదటి రోజు నూతన వస్త్రాలు ధరించిన పిల్లలు పెద్దలు పిండివంటలు చేసుకున్నారు రెండవ రోజు కలిమి పండుగను ఘనంగా జరుపుకున్నారు. పురుషులు కోలాటం వేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామాల యువకులు మహిళలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం



గట్టు : మండలంలోని మాచర్ల గ్రామానికి చెందిన దిగవతి ఎంపీపీ శివన్న గౌడ్ తనీయుడు రాజు గౌడ్ ని పార్టీ ఆహ్వానించాలని గద్వాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్ స్వగృహానికి విచ్చేసిన గద్వాల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్న శ్రీధర్ గౌడ్ మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలకు రావాలని కోరారు. అనంతరం రాజుగౌడ్ అనుకూలంగా స్పందించారు. అనంతరం మాచర్ల గ్రామంలోని బీఆర్ఎస్ కార్య కర్తలతో సమావేశం నిర్వహించి. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిజి సిద్ధిరామప్ప , గట్టు ఎంపీటీసీ రాముడు, గట్టు జి కృష్ణ ,గట్టు మోహన్ గౌడ్ ,గట్టు బీఆర్ఎస్ వెంకటేష్, చాగదోల మునిచంద్రగౌడ్ , మాచర్ల ఇంజన్న గౌడ్ , మా చర్ల మురళీకృష్ణగౌడ్ , మా చర్ల పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండీచాంద్ పాషా ,మాచర్ల రాజు గౌడ్ , ఆనంద్ , ఎండీ చాంద్, గుడలి గణేష్, ముర ళి గౌడ్, ముక్క ర య్య, తెలుగు ఆంజనేయులు, డోకు తిమ్మప్పలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ బెల్ట్ షాపులపై కొరడా

-ఇద్దరు వ్యక్తుల అరెస్టు మద్యం బాటిల్ జప్తు

-ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ



నవతెలంగాణ-అచ్చంపేట రూరల్

అక్రమంగా, ఎలాంటి అనుమతులు లేకుండా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై నిర్వహించిన వరుస దాడులలో అచ్చంపేట పట్టణానికి చెందిన యాదగిరి, గోపాల్ నగర్ తండా చెందిన శ్రీనును అరెస్టు చేసి నాలుగు కాటన్ల బీరు బాటిల్స్, 69 ఐ ఎం ఎల్ విస్కీ బాటిల్స్‌లను జప్తు చేయడం జరిగిందని ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు. ఈ వరుస దాడులలో ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్లు బాలరాజు, సతీష్ సిబ్బంది ఆంజనేయులు, నవీన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..



కొల్లాపూర్ : కొల్లాపూర్ నియోజకవర్గంలో 20ఏళ్లలో జరగని అభివృద్ధిని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి కుడికిళ్ళ గ్రామానికి చెందిన యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో కుడికిళ్ళ గ్రామ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పెచ్చులూడుతున్న పాఠశాలపై కప్పు, గోడలు

-భయాందోళనలో విద్యార్థులు

కొల్లాపూర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(రాణి ఇంద్రాదేవి పాఠశాల) శిథిలావస్థకు చేరుకుని పైకప్పు పెచ్చులూడి కింద పడుతుంది. దీనికి తోడు తరగతి గదుల గోడలునెర్రెలు ఇచ్చి పెచ్చులు ఊడి పడుతున్నాయి. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనకు గురవుతున్నారు. కొల్లాపూర్‌ను పాలించిన సురభి సంస్థానాధీశులు 1930వ సంవత్సరంలో నిర్మించిన ఈ పురాతన భవనంలోనే అప్పటి నుండి పాఠశాలను కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం 210మంది విద్యార్థులు చదువుతున్నారు. భవనంపై ఏర్పాటు చేసిన రేకులు ఎక్కడికక్కడ గాలికి ఎగిరిపోయి, విరిగిపోతున్నాయి. తరగతి గదుల గోడలు పెచ్చులూడుతున్నాయి. తరగతి గదుల పైకప్పులు ఎప్పుడు కూలుతాయోనని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతూ దినదినం నూరేళ్ల గండంగా గడుపుతున్నారు. పాఠశాల భవనం మరమ్మతులకు 'మన ఊరు-మన బడి పథకం' కింద రూ.86 లక్షలు మంజూరైనా టెండర్ల ప్రక్రియ నేటికీ పూర్తవలేదు. పాఠశాల భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ



క్రిష్ణ : రాష్ట్రంలో ఎన్నికల కోడ్‌లో భాగంగా పోలీసులు మంగళవారం వాహనాల తనిఖీ ముమ్మరం చేశారు. అందులో భాగంగాక్రిష్ణా మండలంలోని తెలంగాణ కర్ణాటక రాష్ట్ర సరిహద్దున ఉన్న కృష్ణ చెక్పోస్ట్ వద్ద కృష్ణ పోలీసులు ఎక్సైజ్ అధికారులు వాహనాలు తనిఖీ చేస్తుండగా రూ. 71 వేలు పట్టుబడినట్లు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజలు ఎవరూ కూడా రూ.50 వేల కంటే ఎక్కువ డ బ్బులు, మద్యం, ఇతర వి లువైన వస్తు వులు రవాణా చేయరాదని సూచించారు. ఒకవేళ రవాణా చేస్తే వాటికి సంబం ధించిన పత్రాలు కలిగి ఉండాలని అ న్నారు. లేనిచో వాటిని సీజ్ చేయనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సురేందర్, సిబ్బంది సయ్యద్ బాషా సురేందర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- బీఆర్ఎస్ అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల్

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గద్వాల మండలంలోని బీరోలు, ముల్క లపల్లి గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు ఆయా పార్టీలను వీడి ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన కొం డన్న , వెంకటేష్ , సంజీవులు, జయరాజు, వెంకటన్న, నెం బర్ రాములు, లక్ష్మన్న వెంకటన్న, రత్నం, ప్రదీప్ , ఆనంద్ , కిషోర్, ప్రశాంత్, విజయ్ , ఏసు అభిషేక్‌లు పార్టీ లో చేరారు. అలాగే గట్టు మండలంలోని గొర్లఖాన్దొడ్డి గ్రామా నికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి భీమన్న బండి రాముడు ఆంజనే యు లు, జయన్న బండి ఈరన్న ఈరన్న గోకారి నర్సింహులు ,మహాదేవ్, చాకలి గోపాల్, చాకలి వీరేశ్, శ్రీనివాసులు, దొమ్మరి వీరన్న, చాకలి ఎల్లప్ప, వీరేష్, చాకలి శివప్ప, బెల్లం మీరన్న , గువ్వలదిన్నె గ్రామానికి చెందిన బిజెపి కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ మండల ఉపాధ్య క్షుడు వెంకటేష్ గౌడ్, గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ రంగప్ప, పెద్ద హనుమన్న, చిన్న అనుమన్న, కోళ్ల గోవిందు, బోయ ఎర్రన్న, కావలి తిమ్మప్ప, ఈడిగ తిమ్మప్ప గౌడు, ఆంజనేయ గౌడు, మాజీ ఉపసర్పంచ్ మషప్ప, టక్కప్ప, తప్పముల జింగిలప్ప, కావలి మహదేవ్, చాకలి తిమ్మప్ప, బోయ చిన్న జంగిలప్ప లు బీఆర్ఎస్‌లో చేరారు. కేటీ దొడ్డి , గువ్వలదిన్నె, సోంపు రం, దరూర్ మండలకేంద్రానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు బోయ రాములు, డీసీఎం వెంకటేష్ , నూతన యువ ఓటర్లతో పాటు దాదాపు 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ అభివృద్ధి జరుగాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికరంలోకి రావాల్సిన అవసరం ఎంతైె నా ఉంద న్నారు. అన్ని వర్గాలకు న్యా యం చేయాలని ఉద్దే శంతో సీఎం కేసీఆర్ కొత్త పథ కాలతో మేనిఫెస్టో రూపొ ందించా రన్నారు. ఒకప్పుడు కరువు ప్రాంతమైన గద్వాల ఇప్పుడూ అద్భుతంగా పంట లు సాగు చేస్తుందని అన్నారు. విద్యారం గంలో కూడా ముందుకు దూసుకెళ్తున్నదని అన్నారు. కండ్ల



ముందు కనిపిస్తున్న అభివృద్ధి, పథకాలను కాపాడుకుం దామని కోరారు. ఈ ఎన్నికల్లో మళ్లీ సీఎం కేసీఆర్‌ని, తనను ఆశీర్వదించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ విజయ్, జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రమేష్ నాయుడు, నీలేశ్వర్ రెడ్డి, బీచుపల్లి, కురుమన్న, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మండల అధ్యక్షుడు ఉరుకుందు, రైతు బంధు సమితి అధ్యక్షుడు హనుమంతు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ నర్సింహులు, భగవంతు, బీఆర్ఎస్ నాయకులు చక్రధర్ రావు, యుగంధర్ గౌడ్, ఖాసీం, రంగస్వామి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.





శ్రీ దత్త బీఈడీ కళాశాలను పరిశీలించిన కలెక్టర్



నారాయణపేటటౌన్ : నవంబర్ 30వ తేదీన జరిగే సాధారణ ఎన్నికల దృష్ట్యా నారాయణపేట జిల్లాలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కేంద్ర సాయుధ బలగాలు నారాయణపేట జిల్లాకు రెండు ప్లటున్స్ రావడం జరిగిందని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. మంగళవారం ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో కలిసి కలెక్టర్ కోయ శ్రీ హర్ష శ్రీ దత్త బీఈడీ కళాశాలను సంద ర్శించారు. మక్తల్, నారాయణపేట నియోజకవర్గాల్లోని చెక్ పోస్ట్‌ల వద్ద బందోబస్తు, సమస్యాత్మక గ్రామాలలో ఫ్లగ్ మార్చ్, ఎన్నికల సమయంలో నారాయణ పేట జిల్లా పోలీసులతో పాటు విధులు నిర్వహిస్తారని అన్నారు. కేంద్ర సాయుధ బలగాలకు జిల్లా కేంద్రలోని శ్రీ దత్త బీఈడీ కళాశాలలో వసతి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. సాయుధ బలగాలకు కావలసిన అవసరాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

కానిస్టేబుల్ అభ్యర్థులకు సన్మానం



గట్టు : మండలకేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గట్టు గ్రామం నుంచి ఎన్నికైన కానిస్టేబుల్ అభ్యర్థులను గట్టు గ్రామానికి చెందిన రిటైర్డ్ కండక్టర్ భరత్ కుమార్ ,గ్రామ స్వరాజ్యం కమ్యూనిటీ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా సన్మానం నిర్వహించారు. మల్లేష్ , సివిల్ కుమార్ , సివిల్ రాజ్ కుమార్ ఫైర్ వీరేంద్ర సాగర్ బెటాలియన్ రామాంజనేయులు , బె టాలియన్ ఆంజనేయులు, బెటాలియన్ రిటైర్డ్ కండక్టర్ భరత్ కు మార్ మాట్లాడుతూ కానిస్టేబుల్‌గా ఉద్యోగాలకు ఎన్నికైన అభ్యర్థులు తమ తమ డిపార్ట్మెంట్ లో ఉన్నత స్థానాలలో ఉండాలని, గ్రూప్స్ కు ప్రిపేర్ అయ్యి జీవితంలో మంచి స్థాయిలో ఉండి తల్లి తండ్రులకు, స్వ గ్రామానికి పేరు తేవాలన్నారు. గట్టు గ్రామ యువత కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని రాబోయే నోటిఫికేషన్ల లో ఉద్యోగాలు సాధిం చాలని అకాంక్షించారు. గట్టు గ్రామం నుంచి మొట్ట మొదటిసారిగా ఒకే నోటిఫికేషన్ ఆరు మంది ఎంపిక కావడం శుభ పరిణామమని, యువత కష్టపడి చదివితే ఉద్యోగాలు సాధించవచ్చు న్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ కండక్టర్ భరత్ కుమార్, ఎంపీ టీసీ కృష్ణ, గద్దగుండు బజారి, అశోక్,సంఘం చంద్ర శేఖర్, నాగప్ప, దుబాయ్ నర్సిములు,కమ్మరి రమేష్, గ్రామ స్వరాజ్యం అధ్య క్షులు రాజు సాగర్,ఉరుకుందు,గౌళ్ల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం



గట్టు : మండలంలోని మాచర్ల గ్రామంలోని గద్వాల ఎమల్యే బండ్ల క్రింద అమౌంట్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని సర్పంచ్ పీజీ సిద్దమాప చేతుల మీదుగా ప్రారం భించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఎలాంటి సమస్యలున్న పార్టీ కార్యాలయంలో ఉండా లన్నారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే బండ కృష్ణ మోహన్ రెడ్డిని రెండోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

గద్వాలలో కర్ణాటక రైతుల రాస్తారోకో



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ హామీలు నెరవేర్చలేదంటూ.. కర్ణాటక రైతులు తెలంగాణ రాష్ట్రం లోని జోగులాంబ గద్వాల జిల్లాలో కాంగ్రెస్ పథకాలను నమ్మొద్దు అంటూ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్లో నిరసన తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో అధికారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అగుడు పట్టించిందని, అందుకే తెలంగాణ రాష్ట్రంలో అధికారం కోసం కర్ణాటకలో ప్రవేశొెట్టిన పథకాలకు తోడుగా మరొకటి జోడించి ఆరు పథకాలను పెట్టి ప్రజల్లోకి వెళ్లేందుకు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పథకాలను నమ్మి మోసపోయామని,తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పథకాలను నమ్మి మోసపోవద్దన్నారు. కర్ణాటకలోని రాయచూరు, వడ్డే పల్లి, బూడిదిపాడు, గాజుల పాడు, గ్రామాలకు చెందిన రైతులు ధర్నా చేపట్టారు.తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం మంచి పథకాలను ప్రవేశపెట్టి అందరికీ లబ్ధి చేస్తుందని అందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చేలా ప్రజలు ఆలోచించి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడేలా గద్వాలలో బీ ఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని కో రారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ధర్మారెడ్డితో పాటు 20 మంది పాల్గొన్నారు.

యుద్ధం ఆపండి.. చిన్నారుల ప్రాణాలు కాపాడండి



ఊట్కూర్ : ఇజ్రాయెల్ - పాలస్తీనా దేశాల మధ్య యుద్ధం ఆపాలని, చిన్న పిల్లల ప్రాణాలు కాపాడాలని కోరుతూ మండలంలోని బిజ్వార్‌లో చిన్నారులు ఐక్యరాజ్య సమితి దినోత్సవం సందర్భంగా తెల్ల బెలూన్‌లు ఎగుర వేసి ప్రపంచ దేశాల అధ్యక్షులను,ప్రధాన మంత్రు లను కోరారు. శాంతి, అహింస మార్గంలో సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

కోడ్‌ను ఉల్లంఘిస్తే చర్యలు : డీఐజీ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంభందించిన నేరాలలో నేర విచారణ మరింత సమర్థవంతంగా నిర్వహించి కోర్టుల్లో పకడ్బందీగా చార్జిషీట్ వేయడం ద్వారా రాబోయే ఎన్నికలను ఇన్సిడెంట్స్ ఫ్రీ గా జరిపేందుకు అధికారులు కృషి చేయాలని జోగుళాంబ జోన్ డీఐజీ ఎల్ఎస్ చౌహన్ సూచించారు . ఎన్నికల కోడ్ సందర్భంగా జోన్ పరిధిలో వచ్చే ఎన్నికలను ఇన్సిడెంట్స్ ఫ్రీ గా నిర్వహించేందుకు తీసుకుంటున్న చర్యలలో బాగంగాఎన్నికల కోడ్ లో న మోదు అయ్యే కేసులలో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కు సంబంధించి మంగళవారం జోగుళాంబ జోన్ లోని గ ద్వాల్, మహబూబ్ నగర్, నారాయణపేట, నాగర్ క ర్నూల్, వనపర్తి జిల్లా ల పోలీస్ అధికారులకు డీఐజీ అధ్వ ర్యంలో తెలంగాణ పోలీసు లీగల్ అడ్వైజర్ శ్రీ రాములు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ సందర్భంగా అయ్యే కేసు లను నమోదు చేసే క్రమంలో పాటించాల్సిన సెక్షన్ ఆఫ్ లా, ఆయా కేసుల్లో సమగ్రవిచారణ ఏవిధంగా చేప ట్టాలి , చార్జి షీట్ నమోదుపై శిక్షణలో క్షుణ్ణంగా వివ రించారు. ఈ సందర్భంగా లీగల్ అడ్వైజర్ రాములు మాట్లా డుతూ... ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి నేరం జరిగినప్పుడు నేర విచారణాధికారి మొదట అది ఎన్నికల కోడ్ ఉల్లంఘన లేదా అని చూడాలని, అలాగే నేర విచా రణ అనేది



కేసుకు సంబం ధించిన ఎలాంటి సందేహాలు లేని సాక్షాలను సేకరించాలని అన్నారు. ఎన్నికల ఉల్లం ఘనకు సంభందించిన సాక్షాదారాలను సేకరించాలని , పకడ్బందీ చార్జి షీట్ వేయడం ద్వారా కోర్ట్ లలో ఎదురయ్యే సమస్యలను అధికమించవచ్చునని అన్నారు. సాక్షలను సేకరించడం లో మెరుగైన సాంకేతిక పరిజ్ఞాన ంను ఉపయోగించాలన్నారు. డీఐజీ మాట్లాడుతూ ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు పరుస్తూ పోలీస్ అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీస్ అధికా రులకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్ర మంలో జోగు ళాంబ గద్వాల్ ఎస్పీ రితిరాజ్ , వనపర్తి , మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నారాయణ పేట జిల్లాల ఎస్పీ లు, జోన్ పరిధిలోని పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఆర్.వెంకట్రాములు

నారాయణపేటటౌన్ : చిత్తనూర్ ఘట నపై సిట్టింగ్ జడ్జీ తో విచారణ చేపట్టి బాధ్యులైన పోలీస్‌లపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయ కులు ఆర్ . వెంకట్రాములు అన్నారు. ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా రైతులు చేస్తున్న శాంతియుత పోరాటంలో జరిగిన ఘటనలో గాయపడ్డ రైతులను సీపీఐ(ఎం) జిల్లా బృందం ఆదివారం చిత్తనూరు గ్రామాన్ని సందర్శించి బాధిత రైతు కుటుం బాలను పరామర్శించారు. ఈ సంద ర్భ ంగా సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఆర్. వెంకట్రాములు మాట్లాడుతూ చిత్త నూరు దగ్గర ఏర్పాటు చేసిన ఇథనాల్ పరిశ్రమను పరిసర గ్రామ ప్రజలు తీవ్ర ంగా వ్యతిరేకిస్తూ రెండు సంవత్స రాలుగా పోరాటాలు చేస్తున్నారన్నారు. పరిశ్రమ నుంచి వెలువడే పొల్యూషన్ కారణంగా నీళ్లు కలుషితమై పంట భూ ములు పాడై పోయి అనారోగ్య సమస్యలు తలెత్తుతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ం పక్కన ఉన్న మన్య వాగులో నీరు కలుషి తమై చేపలు పశువులు, జింకలు చనిపో యాయని అన్నారు. పరిశ్రమ నుంచి వెలువడే పొల్యూషన్ వాటర్‌ను వాగులో వదులవద్దని రైతులు పెద్ద ఎత్తున పొల్యూషన్ ట్యాంకును రోడ్డుపై అడ్డగించారు.దీంతో తహసీల్దార్ రైతులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం ప్రయ త్నం చేస్తున్న సందర్భంలో పోలీసులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొన్న వెంటనే డీఎస్పీ సత్యనారాయణ రాగానే లాఠీచార్జికి ఆదేశించారు. దీంతో పోలీసులు రైతులను, మహిళలు, వృద్దులనీ చూడకుండా లాఠీ -లకు పని పెట్టారని, చాలామంది మహి ళలు వృద్దులు గాయపడగా ఒక యువకుడి చేయి విరిగిపోవడంతో ఒక్కసారి రైతులు ఆత్మ రక్షణ కోసం పోలీసులపై ఎదురు తిరిగారని పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా చేస్తున్న నిరసన కార్యక్రమాన్ని డీఎస్పీ హుకుంతో ఒక్కసారి వేడెక్కి రణరంగంగా



మారిందని, ఘటనకు బాధ్యులైన డీఎస్పీ, పోలీస్‌లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇట్టి పరిశ్రమ పొల్యూషన్ ను నేషనల్ పోల్యూషన్ కంట్రోల్ బోర్డు పరిశీలించి పరిశ్రమపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ శాతియు తంగా రైతులు చేస్తున్న పోరాటంలో ఏ ఒక్క రోజు కూడా ఇలాంటి ఘటన చోటు చేసుకోలేదన్నారు. పోలీసులు అత్యు త్సాహంతో ఘటన జరిగిందని అన్నారు. ఈ ఘటన కారణంగా గ్రామ ప్రజలు దసరా పండుగకు దూరమయ్యారని, పండుగ రోజు అని చూడకుండా గ్రామ ంలో పోలీసులు ఇంటింటిపై దాడి చేసి అమాయకులను పట్టుకొని పోలీస్ స్టేషన్లో బంధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఇప్పటికే దాదాపు వంద మం ది రైతులను అరెస్ట్ చేసినట్లు బృందం దృష్టి కి రైతులు తీసుకొచ్చారు. వెంటనే రైతు లను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనను ప్రతి పక్షాలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామి కవాదులు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయ కులు గోపాల్, ఆంజిలయ్య, బలరాం, మహేష్ కుమార్, సుదర్శన్, మల్లయ్య, రాజమల్లు శ్రీకాంత్ పాల్గొన్నారు.



ఓటు హక్కును నియోగించుకోవాలి

- ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

కందనూలు : ఓటర్లు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, పోలీస్ అధికారులు పేర్కొన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుంచి రూబీ గార్డెన్ వరకు సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ (బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్)అధికారులతో సెంట్రల్ ఫోర్స్ సిబ్బంది తో నాగర్ కర్నూల్ టౌన్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. అలాగే రూబీ గార్డెన్ నాగర్ కర్నూల్ లో సెంట్రల్ ఫోర్స్ అధికా రులతో, సిబ్బంది తోటి బ్రీఫింగ్ సెషన్ సమావేశాన్ని నిర్వహి ంచారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన అన్ని విధు ల్లో కేంద్ర బలగాలు నాగర్ కర్నూల్ జిల్లా పోలీసులతో కలిసి ఎన్ని కల ముందు, పోలింగ్ రోజు, ఎన్నికల తరువాత ఎలాంటి అవా ంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా, ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వేయడంలో భరోసా కల్పిం చడం లో భాగంగా ఫ్లాగా మార్చ్, రూట్ మార్చ్‌లు నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఎన్నికల రోజు, ఎన్నికల తరువాత బందోబస్త్ విధులు నిర్వర్తించాలని, ఎన్నికల రోజు పోలి ంగ్ స్టేషన్‌లు, క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో స్టాటిక్ బందోబస్త్, మిగతా ఫోర్స్ రూట్ బందోబస్త్ ,అత్యవసర పరిస్థితి సమయం లో విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్ఎస్టీ టీమ్స్ డ్యూటీ లు, ఏరియా డామినేషన్, కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్స్, విధులపై వివరించారు , కీలకమైన పాయింట్‌ల వద్ద సెంట్రల్ ఫోర్స్ సిబ్బందిని ఉంచనున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర బలగలగాలకు సరైన వసతి ఏర్పాటు చేశామని, చెక్‌పోస్టులవద్ద విధులు నిర్వర్తించే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సుచి ంచారు.ఈ సమావేశంలో నాగర్ కర్నూల అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ , ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్పీ భరత్, నాగర్ కర్నూల్ జిల్ల డీ.ఎస్.పీ మో హన్ కుమార్, నర్సింహ చారీ, సిఐలు ఎస్సైలు , సెంట్రల్ ఫోర్స్ , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మక్తల్‌లో ఫ్లాగ్ మార్చ్ ..



ఊట్కూర్ : నవంబర్ 30న జరిగే సాధారణ శాసనసభ ఎన్నికల సందర్భంగా నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మంగళవారం మక్తల్ పట్టణ కేంద్రంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్ మక్తల్ టౌన్ లో పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమై ఆజాద్ నగర్ , జామియా మజీద్, నేతాజీ నగర్, మారుతి నగర్, యాదవ్ నగర్, ఓల్డ్ థియేటర్ కర్నే రోడ్డు, ఎల్బీనగర్ గుర్లపల్లి రోడ్డు, రహమానియ కాలనీ, ఎల్లమ్మ కాలనీ, అంబేద్కర్ నగర్ వరకు రూట్ మార్చ్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ సాధారణ అసెంబ్లీ ఎన్ని కలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు భద్రత భరోసా కల్పించడానికి, వర్గ బేధాలు లేకుండా అల్లర్లు జరగ కుండా శాంతి భద్రతలు కల్పించడానికి సాయుధ పోలీస్ బలగలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ పర్వ తాలు, కేంద్ర సాయుధ బలగాలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కర్రెమ్మ అవ్వ ఉత్సవాలు

ఊట్కూర్ : మండలంలోని చిన్న పొర్ల గ్రామంలో మంగళవారం కర్రెమ్మ అవ్వ ఉత్సవాలు భాజా భజం త్రీలతో ఘనంగా నిర్వహించారు. భక్తులు దేవా లయం దగ్గర వచ్చి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. గ్రామంలో జాతర ఉత్సవాలు తలపించేలా నిర్వహి ంచారు. సుధూర ప్రాంతాలైన హైదరాబాద్ , మహబూబ్ నగర, నారాయణపేట, మక్తల్ లో నివాస ముంటున్న భక్తులు తమ మొక్కు బడులను చెల్లించుకున్నారు.

ఘనంగా విజయదశమి వేడుకలు

మరికల్ : మరికల్ యువక మండలి అధ్యక్షులు రవి కిరణ్, కార్యదర్శి కు ట్టారాసూరు రవి, ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విజయదశమి వేడుకలను మంగళవారంఎలక్ట్రానిక్ డ్రోన్ యంత్రంతో ఘనంగా నిర్వహించారు. సోమవారం సాయంత్రం 5:30 గంట లకు ఆంజనేయ ఆలయం దగ్గర బ్రాహ్మణులతో పూజా కార్యక్రమం నిర్వహించి కాషాయపు జెండాలతో పడ మర దిశ, సర్పంచ్ గోవర్ధన్, జెడ్పీ చైర్ పర్సన్ సురేఖ రెడ్డి, వైస్ ఎంపీపీ రవికుమార్, ఎంపీటీసీ గోపాల్ , ఎంపీటీసీ శ్రీనివాసు జాత, మండల కో ఆర్డినేట్ సభ్యులు ఎండీ మతిన్, వార్డు మెంబర్లు గ్రామ ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు బెలగాంది వీరన్న, రఘు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లంబడి తిరుపతయ్య, లంబడి రాములు, రాజమూర్ కొండారెడ్డి, రామస్వామి, జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించారు. అనంతరం బస్టాండ్ వద్ద రావణ దహనం, గ్రామ సర్పంచ్ కె గోవ ర్ధన్, యువక మండలి అధ్యక్షులు రవి కిరణ్, చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవి కిరణ్ మాట్లాడుతూ మరికల్ మండలం దినదిన అభివృద్ధి చెందుతున్న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కడ లేని విధంగా మరికల్ మండల పరిధిలో గ్రామ ప్రజలు, మహిళలు, విద్యార్థులు,



వ్యాపారస్తులు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు సహకరించినందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. విజయదశమి పండుగను ఘనంగా జరుపుకున్నారు.

శమీ పూజ

ఊట్కూర్ : మండలంలోని బిజ్వార్ గ్రామంలో విజయదశమి సందర్భంగా పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో శమీ వృక్ష ఆయుధ పూజ కార్యక్రమం స్థానిక సర్పంచ్ సావిత్రమ్మతో పూజారి నర్సింహా చారి చేయించారు . అనంతరం జమ్మి ఒకరికి ఒకరు అందించుకొని దసరా శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సుధాకర్ రెడ్డి,హెచ్, నర్సింహా, దత్తప్ప, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.